

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ
గోదావరి జిల్లా

శుక్రవారం,25 ఏప్రిల్ 2025

8 పేజీలు


# ఉగ్రవాదుల దాడి అమానుషం

**- మంత్రి పార్థసారధి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ**






**నూజివీడు,మేజర్‌న్యూస్:** పహల్గామ్ ఉగ్రదాడికి నిరసనగా నూజివీడులో రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఆధ్వర్యంలో గురువారం రాత్రికొవ్వొత్తులర్యాలీ నిర్వహించారు. మృతులకు సంతాపం తెలియజేశారు.

ఇటీవల జమ్మూ కాశ్మీర్ ఉగ్రవాదులు దాడిలో మరణించిన అమరులకు నూజివీడు మండలం యనమదల గ్రామంలో భారీ కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి ఘన నివాళులు అర్పిస్తూ, ఉగ్రవాదుల దాడిని రాష్ట్ర గృహనిర్మాణ ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఖండించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడి అమానుషమని, దేశమంతా ఒక్కతాటిపై నిలవాలన్నారు. మృతుల కుటుంబాలకుప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఉగ్రదాడిలో పర్యాటకులు మృతి చెందడం విచారకరమని పేర్కొన్నారు. దాడుకు పాల్పడిన ఉగ్రవాదులపై ప్రధాని మోడీఉక్కుపాదం మోపుతారని అన్నారు. దుశ్చర్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.




# పహల్ గామ్ ఉగ్రదాడి పిరికిపంద చర్య

**- శాసనసభ ఉపసభాపతి 'కనుమూరి', కలెక్టర్ నాగరాణి,నటుడు రావు రమేష్**

**ఆకివీడు,మేజర్‌న్యూస్ :** ఆకివీడులో గురువారం రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ప్రముఖ సినీ నటుడు రావు రమేష్ పహల్ గామ్ ఉగ్రవాదదాడిని ఖండిస్తూ ఏర్పాటుచేసిన కొవ్వొత్తుల ప్రదర్శనలో పాల్గొన్నారు. కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ పహల్ గామ్ ఉగ్రవాదదాడి ఒకపిరికిపంద చర్యఅని, దేశభద్రతకై భారతీయులందరూ ఐక్యంగా ఉండాలన్నారు. భారతదేశ సమగ్రతను ఏ ఒక్కరు దెబ్బతీయలేరని ఉద్ఘాటించారు. ఈసందర్భంగా ఉగ్రవాదదాడిలో మరణించిన వారికి తనప్రగాఢసంతాపాన్ని తెలియజేస్తూ,వారి కుటుంబసభ్యులకు తన సానుభూతిని తెలియజేశారు.

# 10లో ఫలితాలు సాధించిన 'ప్రభుత్వ' విద్యార్థులకు అభినందనలు

**- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి 2024-25 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలయందు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులు పొందిన 10మందివిద్యార్థిని, విద్యార్థులను గురువారం మెమొంటోలతో సత్కరించారు. అదేవిధంగా సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులను,విద్యార్థుల తల్లిదండ్రులను కూడా సత్కరించియున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి భవిష్యత్ లక్ష్యాలకు సంబంధించి మార్గనిర్దేశం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో చదివితేనే మెరుగైన ఫలితాలను సాధిస్తాం అనేది నిజం కాదని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు నిరూపించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రైవేటు విద్య అనేది చాలా ఖర్చుతో కూడుకున్నదని, ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులతో పాటు సుశిక్షితులైన ఉపాధ్యాయులు కూడా ఉంటారనే విషయాన్ని ప్రతి ఒక్క తల్లిదండ్రులు గమనించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈ విద్యాసంవత్సరంలో 500కు పైగా

- తరువాయి 2లో..

# మే 7 నుండి అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుని బ్రహ్మోత్సవాలు





**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోనే ప్రముఖ దేవాలయాల్లో ఒకటిగా విరాజిల్లుతున్న ద్వారకా తిరుమల చిన్న వెంకన్న ఆలయానికి నిత్యం వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించి తరిస్తున్నారు. భక్తులకు తగినట్లుగా ఆలయ దిన దినాభివృద్ధి చెందుతుంది. వైఖానస ఆగమం శాస్త్రాన్ని అనుసరించి శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు ఇక్కడ అత్యంత వైభవంగా సంవత్సర కాలానికి రెండుసార్లు సాంప్రదాయగా నిర్వహిస్తారు. ఈ క్రమంలోనే మే నెల 7వ తేదీ నుంచి 14వ తేదీ వరకు స్వామి వారి వైశాఖమాస తిరుకళ్యాణ మహోత్సవములు జరుగుతున్నాయని దేవాలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ వి సత్యనారాయణ మూర్తి తెలిపారు. ఉత్సవాలు ఇలా మే నెల 7వ తేదీ ఉదయం10గంటలకు స్వామివారిని పెండ్లికుమారునిగాను అమ్మవాలను పెండ్లి కుమార్తెల గాను చేయుట రాత్రి 7 గంటలకు గజవాహనంపై శ్రీ స్వామివారి గ్రామోత్సవము, 8వ తేదీ ధ్వజారోహణ రాత్రి 9 గంటలకు హంస వాహనంపై శ్రీ స్వామివారి గ్రామోత్సవము, తొమ్మిదో తేదీన ఉదయం 7 గంటలకు సూర్యప్రభ వాహనంపై స్వామివారి గ్రామోత్సవం, రాత్రి 7గంటలకు చంద్రప్రభ వాహనంపై శ్రీస్వామివారి గ్రామోత్సవము, పదవ తేదీ ఉదయంహనుమత్ వాహనంపై శ్రీస్వామివారి గ్రామోత్సవము, రాత్రి 7గంటలకు ఎదుర్కోలు ఉత్సవము, 8:30 నిమిషాలకు వెండి శాసన వాహనంపై శ్రీ స్వామి వారి గ్రామోత్సవము, 11వ తేదీ ఉదయం ఏడు గంటలకు సింహ వాహనంపై శ్రీ స్వామి వారి గ్రామోత్సవము, రాత్రి 8 గంటలకు శ్రీ స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవము అనంతరం వెండి గరుడ వాహనంపై శ్రీ స్వామి వారి గ్రామోత్సవము, 12వ తేదీ రాత్రి 8 గంటలకు శ్రీ స్వామివారి రథోత్సవం, 13వ తేదీ ఉదయం 10:30గంట నుండి చక్రవారి,అవభృధోత్సవము, మధ్యాహ్నం మూడు గంట నుండి వేద సభ, రాత్రి ఎన్ని గంటలకు శ్రీ స్వామివారి ధ్వజ అవరోహణ, రాత్రి 9 గంటలకు శ్రీ స్వామివారి అశ్వ వాహనంపై గ్రామోత్సవము, 14వ తేదీ ఉదయం చూర్ణోత్సవం,వసంతోత్సవము, రాత్రి 7 గంటలకు ద్వాదశ కోవెల ప్రదక్షిణలు, శ్రీస్వామివారి శ్రీ పుష్పయాగంతో ఉత్సవాలు పరిసమాప్తము. కళ్యాణోత్సవాలు నిర్వహించి కారణంగాశ్రీ స్వామివారి నిత్యార్థ కల్యాణములు మరియు అర్ధ్వత సేవలో జరుపబడవు కావున భక్తులు గమనించగలరు. ఈవో మూర్తి తెలిపారు. క్షేత్ర పురాణ కథ

- తరువాయి 2లో..

# షేక్ రహిమాన్ జ్ఞాపకార్థం కుర్చీలు అందజేసిన ఆమె భర్త హుస్సేన్






**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రిటైర్డ్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ ఏలూరు యూనిట్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవాకార్యక్రమాలలో భాగంగా గురువారం సెయింట్ థెరిస్సా మహిళా కళాశాల రిటైర్డ్ తెలుగు శాఖాధ్యక్షురాలు కీర్తిశేషులు షేక్ రహిమాన్ జ్ఞాపకార్థం ఆమె భర్త, యూనిట్ అధ్యక్షులు షేక్ హుస్సేన్ ఆర్థిక సహకారంతో చాణిక్యపురిలో ఉన్న ప్రైమరీ హెల్త్ సెంటర్ ఉపయోగార్థం రూ.6వేలు విలువ కలిగిన 10కుర్చీలనుడాక్టర్ ఎస్.మానస కి అందజేశారు. కోటదిబ్బలోని సబ్ ట్రెజరీ ఆఫీసు అవసరార్థం రూ.5500 విలువ కలిగిన 10 కుర్చీలను అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ జి. సత్యనారాయణకి అందించటం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజం నుంచి ప్రయోజనం పొందుతుందని ప్రతి ఒక్కరూ తమకు వీలైన సహాయం, సహకారం పేదవారికి ,అవసరమైనచోట అందించాలన్నారు.

ఈకార్యక్రమంలో ఆర్.సి.టి.ఏ.రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్. వెంకటేశ్వరరావు, రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షురాలు డాక్టర్ జి.లలిత, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు డాక్టర్ ఎన్.వి.వి.ఎస్. ప్రసాద్, డాక్టర్ కె.శ్రీకాంత్,సబ్ ట్రెజరీఆఫీసర్ఎం.స్వరాజ్య మణి,ట్రెజరీ సిబ్బంది,చాణిక్య పురికాలనీ అసోసియేషన్ సభ్యులు పి.రాజారావు, వి.సుబ్రహ్మణ్యం, ఏ.రామకృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.

## బిఎస్సీ నర్సింగ్ జి.ఎన్.ఏం అర్హతలతో విదేశాలలో ఉద్యోగావకాశాలు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బిఎస్సీ నర్సింగ్ జి.ఎన్.ఏం పూర్తి చేసి అర్హత కల్గిన నిరుద్యోగ యువతి యువకులకు విదేశాలలో ఉద్యోగ ఉపాధి కల్పించుటలో భాగంగా ప్రభుత్వం ద్వారా 8 నెలలు జర్మనీ బాష పై ఉచిత శిక్షణ మరియు ఉచిత భోజన నివాస సదుపాయం ఇచ్చి బి2 లెవెల్ పరీక్ష ద్వారా జర్మనీ నందు వున్న వివిధ హాస్పిటల్స్ నందు ఉద్యోగం ఇప్పించబడునని డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు గురువారం తెలిపారు. ఆసక్తి వున్న నిరుధ్యోగ యువతీ యువకులు ఈ నెల 26న గుంటూరు నందు రిజిస్ట్రేషన్ చేయుంచుకోవాలని, ఇతర వివరములకు 9030744877 లేదా 9866656743 వారిని సంప్రదించవచ్చన్నారు.

## 26న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు కొల్లేరు ప్రాంత పర్యటన

ఏలూరు,మేజర్ న్యూస్ : కొల్లేరు ప్రజల సమస్యలపై ఈనెల 26న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కొల్లేరు ప్రాంత పర్యటన చేస్తున్నారని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి ఒక ప్రకటనలో తెలియజేశారు. సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు మంతెన సీతారాం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం,జిల్లా నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈనెల 26న ఉదయం 9 గంటలకు గుడివాక లంక కొల్లేరు ప్రజలతో సమావేశం నిర్వహిస్తారని, అనంతరం 10 గంటలకు పెదఎడ్లగాడి వద్ద కొల్లేరు పరిశీలన, 11 గంటల కు కొవ్వాడలంకలో కొల్లేరు ప్రజలతో సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. కొల్లేరును 5వ కాంటూరు నుండి 3వ కాంటూరుకు కుందించడం ద్వారా కొల్లేరు ప్రజల సమస్యలు పరిష్కారానికి శాశ్వత పరిష్కారం లభిస్తుందని అందుకు సిపిఎం కృషి చేస్తుందని వివరించారు. కొల్లేరు ప్రజల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న కృషిలో భాగంగానే సిపిఎం రాష్ట్ర నాయకత్వ బృందం ఈ పర్యటన చేస్తున్నదని పేర్కొన్నారు. ఇటీవల కొల్లేరు ప్రజల సమస్యలపై సిపిఎం ప్రజా చైతన్య యాత్ర నిర్వహించిందని గుర్తు చేశారు. 26న జరుగుతున్న సిపిఎం రాష్ట్ర నాయకత్వ బృంద పర్యటనలో కొల్లేరు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## జమ్మూ కాశ్మీర్ ఘటనపై కూటమి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** జమ్మూ కాశ్మీర్లో పాకిస్తాన్ ఉగ్రవాదులు టూరిస్టులపై కాల్పులు జరపటాన్ని కూటమి నేతలు తీవ్రంగా ఖండించారు. గురువారం స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి గాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడులు మాట్లాడుతూ పాకిస్తాన్ తీవ్రవాదులు జరిపిన దాడిలో 22 మంది మరణించారని అన్నారు.

పొరుగు దేశమైన పాకిస్తాన్‌కు భారత్ అన్ని విధాల సహకారమందిస్తుందని, భారత టూరిస్టులపై దాడి హేయమైన చర్యగా వారు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కూటమినేతలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు చాటపర్రు సెక్షన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు మండలం, చాటపర్రు సెక్షన్ పరిధి లో ఉన్న 11 కెవి చాటపర్రు-గుడివాకలంక పరిధిలోగల గుడివాకలంక, కోటేశ్వరదుర్గాపురం, తిమ్మా రావు గూడెం,11కెవి కొమడవోలు ఆటోనగర్ ఫీడెర్ పరిధిలోగల ఆటోనగర్, కొమరవోలు,తూర్పులాకులు, సాయినగర్,హమాలీ కాలని ఏరియా లైన్లో గల చెట్లు తొలగించుటకు గానుఈనెల 25వ తేదీ శుక్రవారం ఉదయం 6 గం.ల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ నిలిపి వేయబడును. కనుక పైన పేర్కొన్న పరిసర ప్రాంతాలకు విద్యుత్‌సరఫరా నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఆపరేషన్ కె.ఎం. అంబేద్కర్ గురువారం తెలిపారు. వినియోగ దారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## గురుకుల కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** గిరిజన గురుకుల జూనియర్ కళాశాలలో చేరేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఐటీడీఏ పీవో శ్రీరాములు నాయక్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూకోట రామచంద్ర పురం, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి జూనియర్ కళాశాలలో చేరేందుకు ఈనెల 24వ తేదీ నుండి వచ్చే నెల 18వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలియజేశారు. జూనియర్ గురుకుల కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సీఈసీ, హెచ్ఈసి, ఏ అండ్ టి గ్రూపులు ఉన్నాయని అన్నారు. పదవ తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగావిద్యార్థులనుఎంపికచేయడం జరుగుతుంద న్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఆయా కళాశాలలో సంప్రదిస్తే ఉచితంగా ఆన్ లైన్ చేస్తారని. కోటరామచంద్రపురం 9490957254, బుట్టాయిగూడెం 9490957250, జీలుగుమిల్లి 9490957252 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## 26న కథా కుసుమాలు ఆవిష్కరణ

**నరసాపురం,మేజర్‌న్యూస్:** ఈ నెల 26వ తేదీ శనివారం పశ్చిమగోదావరి జిల్లా రచయితల సమాఖ్య ఆధ్వర్యంలో సాహిత్య కార్యక్రమం నిర్వహించనున్నారు. స్థానిక అల్లూరి సాంస్కృతిక కేంద్రంలో శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు వివిధ రచయితల పుస్తకాల ఆవిష్కరణ,సాహిత్య సభ జరగనుంది. తమ్మ సత్యనారాయణ వ్రాసిన భక్త మార్కండేయ పద్య నాటకం, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి విరచిత సాక్షాత్కారం నవల, డాక్టర్ ఎం సుగుణ రావు విరచింత ఫైనల్ డయాగ్నోసిస్ నవల ఆవిష్కరిస్తారు. జిల్లాలోని వివిధ రచయితల కథ కుసుమాలు పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పాలకోడేటి సత్యనారాయణ ,సుగుణ రావు ,బాబు శ్రీ,రెడ్డప్ప దవేజీ మట్టా సుధీర్ మోహన్ తదితరులు పాల్గొని నిర్వహిస్తారు.

## 10లో ఫలితాలు సాధించిన 'ప్రభుత్వ' విద్యార్థులకు అభినందనలు

మొదటిపేజి తరువాయి

మార్కులు సాధించిన 1,485 మంది విద్యార్థులకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.విద్యార్థులను వారి భవిష్యత్ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కే ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి ఇ.నారాయణ,విద్యార్థులు, తల్లిదండ్రులు ఉన్నారు.

## మే 7 నుండి అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుని బ్రహ్మోత్సవాలు

మొదటిపేజి తరువాయి

ఇది ద్వారకా మహర్షి తపో ఫలితంగా ఉద్భవించిన ఈ క్షేత్రం చిన్న తిరుపతిగా పిలువబడుతుంది. ఇక్కడ స్వయం వ్యక్తిగా కొలువైన చిన్న వెంకన్న పుట్టలో వెలిశారు.దీంతో స్వామివారి పాదుకలు పుట్ట లో ఉండడంతో శ్రీవారికి పాదపూజ లేదు అందుచేత పెద్ద తిరుపతి నుంచి స్వామివారిని తెచ్చి స్వయం వ్యక్తిని వెనక ప్రతిష్టించారు.దీంతో ఒకేఅంతరాలయంలో స్వామిలు ఇద్దరు మూర్తులుగా కొలువై ఉండటంవల్ల ఏటా వైశాఖ,ఆశ్వయుజ,మాసాలలో కల్యాణ మహోత్సవాలు జరుగుతాయి. తిరుమల తిరుపతి స్వామి వారు ఇక్కడ ఉన్నారు. కనుక శ్రీవారికి భక్తులు ఇక్కడ మొక్కులు తీర్చుకునే సంప్రదాయం ఉంది కానీ ఇక్కడ మొక్కులు పెద్ద తిరుపతి లో తీసుకోకూడదు పెద్ద వెంకన్న ఉన్న క్షేత్రాన్ని తిరుమల తిరుపతి అనిచిన్నవెంకన్న ఉన్నక్షేత్రాన్ని ద్వారకాతిరుమల అని పిలుస్తారు.

## నేడు విజయరాయి సెక్షన్ పరిధిలో విద్యుత్ నిలిపివేత

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** పెదవేగి మండలం, విజయరాయి సెక్షన్ పరిధిలో ఉన్న 33/11 కెవి రాయుడు పాలెం సబ్ స్టేషన్ పరిధిలో గల 11 కెవి రాయుడు పాలెం అగ్రికల్చర్ ఫీడర్ లో చెట్లు తొలగింపు కారణముగా ఈ నెల 25వ తేదీ శుక్రవారం ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ కె.ఎం.అంబేద్కర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కనుక రాయుడుపాలెం సబ్ స్టేషన్ లోని పరిసర ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడునని, వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు బుధవారం రాత్రి మండలంలోని తాటాకులగూడెం గ్రామంలో కాటుబోయిన సత్తిబాబు కుమారుడి వివాహ వేడుకకు జనసేన జిల్లా అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్, మండల అధ్యక్షులు పసుపులేటి రాము తో కలిసి వధువు వరులను అక్షింతలు వేసీ దీవించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన పలువురు మాట్లాడుతూ ఎంతటి పేదవాడైన తమ ఇంట్లో శుభకార్యం జరుగుతుంది తమరు రావాలి అంటూ ఆహ్వానిస్తే ఎన్ని పనులు ఉన్నా వాటిని పక్కనపెట్టి శుభకార్యానికి శాసనసభ్యులు బాలరాజు హాజరవుతుండడం చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. పిలవగానే హాజరైన ఎమ్మెల్యే చిర్రి బాలరాజును, జనసేన నాయకుడు గడ్డ మణుగు రవికుమార్ అభినందిస్తున్నారు. పేదవాడికి అండగా ఉంటే అదే అదృష్టమంటూ వారి భావనగా పలువురు పేర్కొంటున్నారు.

# ఉక్కు రంగంలో ఆత్మనిర్భర్ భారత్ దశగా అడుగులు





– ఇండియా స్టీల్ ఆరో ఎడిషన్ ముంబైలో ఘనంగా ప్రారంభం

**ముంబై /భీమవరం,మేజర్ న్యూస్ :** దేశంలో ప్రస్తుతం 230 మిలియన్ టన్నులు ఉన్న ఉక్కు ఉత్పత్తిని 2030 నాటికి 300 మిలియన్ టన్నులకు పెంచే లక్ష్యంగా ఉక్కు రంగంలో ఆత్మనిర్భర్ భారత్ కు వేగంగా అడుగులు పడుతున్నాయని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు.

ఉక్కు మంత్రిత్వ శాఖ ఎఫ్ఐసిసిఐ సంయుక్తంగా మూడు రోజులు పాటు నిర్వహిస్తున్న ఇండియా స్టీల్ ఆరో ఎడిషన్‌ను ముంబైలో గురువారం కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ ప్రారంభిం చిన అనంతరం జిందాల్, జే ఎస్ డబ్ల్యు, చిన్న పరిశ్రమలు, మైక్రో స్టార్ట్ అప్ కంపెనీలు తదితర స్టాల్స్ ను కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ తోపాటు అధికారులు సందర్శించారు. దేశ, విదేశాల నుండి పెద్ద సంఖ్యలో ఉక్కు రంగానికి చెందిన ప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. భారత ఉక్కు రంగ అభివృద్ధికి నూతన ఆవిష్కరణలకు వేదికగా నిలిచే ఇండియా స్టీల్ 2025 ఆరో ఎడిషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక వ్యవస్థలో ఉక్కు రంగం కీలకమైందని, ఇది 2శాతం జిడిపీ వాటాతో దేశ నిర్మాణ ప్రగతికి భద్రమైన పునాది అన్నారు. ఈ సమావేశంలో వరల్డ్ స్టీల్ అసోసియేషన్ డైరెక్టర్ జనరల్ ఎడ్విన్ బాసన్, ఛత్తీస్‌గఢ్ వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి లక్షణ్ లాల్ దేవాంగన్, కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ కార్యదర్శి సందీప్ పౌండ్రిక్, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ అమరేంద్ర ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో యోగాసన పోటీలు : విజేతలకు బహుమతులు



**నూజివీడు,మేజర్ న్యూస్:** శ్రీ అన్నేరామకృష్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లపల్లిలో యోగసన పోటీలు నిర్వహించిన్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుని పి.రాధికారాణి తెలిపారు. జూనియర్ విభాగంలో స్కూల్ ఆఖరురోజున పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో 52 మంది విద్యార్థులు పాల్గొన్నారు. యోగా పోటీల్లో పద్మాసనం, బుద్ధ పద్మాసనం, వజ్రాసనం, పశ్చిమోత్తాసనం, సింహాసనం, సవాసనం,చక్రాసనం, వక్రాసనం, తాడాసనం, త్రికోణాసనం, వీరాసనం, ధనురాసనం, పర్వతాసనం, భుజంగాసనం, హలాసనం మధ్య పోటీలు నిర్వహించారు. 8 మంది విద్యార్థినీ విద్యార్థులు విజేతలుగా నిలిచారని తెలిపారు. సుచంద్రిక,షేక్ మునీర్, విజయ భాస్కర్, జయశ్రీ, వరసాయి, ఫ్రైజీ, శిరిణి, జగదీష్. యోగా పోటీల్లో విజేతలకు జీవ శాస్త్ర ఉపాధ్యాయుని విజయలక్ష్మి,పార్ట్ టైమ్ ఇన్‌స్ట్రు క్టర్ లక్ష్మి బహుమతులును అందచేశారు. ఈకార్యక్ర మంలో ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు రవీంద్ర, విజయలక్ష్మి, సాకారవి,పార్ట్ టైం ఇన్ స్ట్రక్టర్ లక్ష్మి నాన్ టీచింగ్ సిబ్బంది నారాయణ పాల్గొన్నారు.

# ఫెయిల్ అయ్యామని కుంగిపోవద్దు : సప్లిమెంటరిలో సత్తాచూపండి

– విద్యార్థులకు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి హితవు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఇటీవల పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులు కాలేకపోయిన విద్యార్థులు ఎంత మాత్రం అధైర్యపడాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ కె వెట్రిసెల్వి ఉద్బోధించారు. పబ్లిక్ పరీక్షల్లో చిన్నచిన్న పొరబాట్ల వల్ల మార్కులు తగ్గి ఫెయిల్ అయి వుండొచ్చ న్నారు.అంతేగానీ ఫెయిల్ అయిన విద్యార్థులు తెలివితేటలు లేనివారు మాత్రం కాదని స్పష్టం చేశారు.ఈ సమయంలో నిరాశచెందకుండా సాధనచేసి ఉత్తీర్ణులు కావాలన్నారు. విద్యార్థులకు అవసరమైన మెరుగైన విద్యాభోదనను అందించేందుకు జిల్లాయంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. ఎటువంటి ప్రతికూల ఆలోచనలతో ప్రాణాలమీదకు తెచ్చుకోకుండా, నిరాశ, అంధోళన వత్తిడిచెం దకుండా నిర్విరామంగా కృషిచేస్తే విజయం తథ్యమని చెప్పారు. మే 19వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరిగే సప్లిమెంటరీ పరీక్షలకు ఆత్మ విశ్వాసంతో హాజరై ఉత్తీర్ణత సాధించవచ్చున్నారు. జిల్లాలో పదోతరగతి పరీక్షలకు 22,365 మంది విద్యార్థులు హాజరు కాగా వారిలో 17,274 మంది ఉత్తీర్ణత సాధించారని, ఇయితే మరో 5,091 మంది ఫెయిల్ అయిన విద్యార్థులు నిరాశ, నిస్పృహలకు గురికాకుండా ఉండేందుకు ప్రధానోపాధ్యాయులుకి కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు.ఈ మేరకు ఆయా విద్యార్థులకు కూడా పునశ్చరణ తరగతులు కూడా నిర్వహించాలని ఆదేశించారు. అదే విధంగా ఫెయిల్ అయిన విద్యార్థులను ఉత్తీర్ణులు అయ్యే విధంగా ఎంఇవోలు, హెచ్ఎంలు కార్యాచరణ తయారుచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా ఒకటి, రెండు సబ్జెక్టులలో పాస్ కాని విద్యార్థులపై దృష్టి పెట్టాలని ఆదేశించారు.

# పది ఫలితాల్లో సత్తా చాటిన డాక్టర్ కె.కె.ఆర్. గౌతమ్ స్కూల్



**తణుకు,మేజర్ న్యూస్ :** 2024-25 విద్యా సంవత్సరంలో పది ఫలితాల్లో సత్తా చాటిన డాక్టర్ కె.కె.ఆర్. గౌతమ్ స్కూల్ విద్యార్థులను అభినందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొంపెల్ల పుష్పలత. 588 మార్కులు సాధించిన నక్షత్రను అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా పుష్పలత మాట్లాడుతూ వారు చూపిన కృషి, పట్టుదల,సంకల్పం మా పాఠశాల చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిందని తెలియజేశారు. జి.బి. ఓజస్వి ప్రియమాలా, డి.హెచ్.ఆర్.సాహిత్ 585 మార్కులు సాధించారన్నారు. 24 మంది విద్యార్థులు 550పైగామార్కులు సాధించారనీ, మొత్తం 44 మంది విద్యార్థులు 500 మార్కులకుపైగా విజయో సాధించారని పరిమిత కాలం లోనే మా విద్యార్థులు అపూర్వ ప్రతిభను ప్రదర్శించి, తణుకు పట్టణంలోని ఇతర విద్యా సంస్థలకు గట్టి పోటీనిచ్చారనీ అన్నారు. ఈ విజయానికి తోడ్పడిన అధ్యాపక బృందానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు.

## 10 ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థుల రికార్డ్





**కైకలూరు, మేజర్ న్యూస్,** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన 10వ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలలో వరుసగా 11వసారి కైకలూరు శ్రీ చైతన్య రికార్డు సృష్టించింది. అద్దేపల్లి దేదీప్య 593 మార్కులతో కైకలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో మొదటి స్థానం సాధించింది. చింతపల్లి లిప్సిక సాయి 590, పోలగాని నవ్యశ్రీ 590 మార్కులతో రెండవ స్థానం సాధించగా, అడ్డాల శ్రావణి 587తో మూడో స్థానం సాధించింది. ఎండి అఖిల్ 586, కల్లూరి హాసిని 586, వల్లూరుపల్లి చందన రాజు 584, పొట్ల చాందిని 583,నున్న సుప్రియ 583, పేటేటి మినిష్ సాయి సాదిత్య 583, కట్ట సాహిత్య సాయి 580 మార్కులు సాధించారు. 580కు పైగా 17 మంది, 550 పైగా 43 మంది, 500 పైగా 68 మంది మంచి ఫలితాలు సాధించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ పాల్గొని విద్యార్థులను, తల్లిదండ్రులను,ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా ఏజీఎం ఎస్ పార్థసారథి,ఏలూరు రీజినల్ ఇన్చార్జ్ సిహెచ్ ఉదయభాస్కర్, జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్ వెంకటేశ్వరరావు పాఠశాల ప్రిన్సిపల్ డి.సురేంద్ర, పి.దానయ్య ,నరేష్ కుమార్, జిఎస్ బాబు,అనోద్ రాజు,విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జమ్మూ కాశ్మీర్ ఉగ్ర దాడిని ఖండించిన ముస్లింలు

భారతీయూల పై దాడి అమానుషం – ఇస్లాంలో హింసకు తావు లేదు



**చింతలపూడి,మేజర్ న్యూస్ :** జమ్మూ కాశ్మీర్‌లో పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడిని చింతలపూడి పట్టణ జామియా మసీదు కమిటీ ,పట్టణ జమాతే ఇస్లామీ హింద్ తరుపున గురువారం జామియా మసీదు ఆవరణలో విడుదల చేసిన ప్రకటనలో ఖండించారు. దాడుల్లో మృతి చెందిన వారి ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా మసీదు కమిటీ అధ్యక్షుడు సయ్యద్ రహీమ్ ( బాబు) మాట్లాడుతూ భారత దేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటు తుంది అని,భారత రాజ్యాంగం సూచించిన విధంగా కుల మతాలకు అతీతంగా దేశంలో అందరూ సోదరుల కలసి మెలసి ఉంటున్నారని అన్నారూ.దేశం అభివృద్ధి,మత సామరస్యం ఓర్వలేక ఉగ్ర వాద ముష్కరులు భారతీయుల పై పాశవికంగా కాల్పులు జరపడం పిరికి పంద చర్య అని అన్నారు. దీనిని పట్టణ ముస్లింలు అందరు తరుపున ముక్త కంఠంతో ఖండిస్తున్నాం అని,దాడికి పాల్పడిన వారిపై భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జ మాత్ ఇస్లామీ హింద్ పెద్దలు ఎండీ అక్బర్ అలి మాట్లాడుతూ ఇస్లాం అంటేనే శాంతి అని,ఇస్లాంలో హింసకు తావు లేదు అని,హింసకు పాల్పడే వారు నిజమైన ముస్లిం కాజాలరు అని మహమ్మద్ ప్రవక్త ఆనాడే తెలిపారని అన్నారు.ఈ సమావేశంలో మసీదు కమిటీ కార్యదర్శి ఎండీ జిలాని, కమిటీ ముఖ్య కార్యవర్గ సభ్యులు ఎండీఇస్మాయిల్,సయ్యద్ రజాక్,ఎస్‌కె.సుభాని, ఇమ్రాన్,పాషి,అబిద్,అజాద్,రహంతుల్లా ,రసూల్, వహబ్, ముజీబ్, జానీ, సల్మాన్ ,మసీదు ఇమామ్,మౌజన్‌లు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు : 7మద్యం సీసాలు స్వాధీనం



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** ఎక్సైజ్ దాడులలో బెల్ట్ షాపు నిర్వాహ కుడి అరెస్టు, 7 మద్యం సీసాల స్వాధీనం. ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ నిర్వహించిన దాడులలో పాలకొల్లు మండలం, లంకల కోడేరు గ్రామంలో సి హెచ్ శ్రీనివాసు అను వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్దనుండి 7 మద్యం బాటిళ్ళును స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ దాడులలో ఎస్ఐలు పి.మహేష్, జి.రఘు,సిబ్బంది పాల్గొన్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పాలకొల్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ తెలిపారు.

# కొంతేరులో పాత కక్షలు నేపథ్యంలో వ్యక్తి హత్య

**– కత్తితో దాడి**

**– ఘటనా స్థలంలోనే మృతి**



**యలమంచిలి, మేజర్ న్యూస్ :** పాత కక్షలు నేపథ్యంలో మండలంలోని కొంతేరు గ్రామం నందు బుధవారం రాత్రి కత్తితో దాడి చేసిన సంఘటనలో కత్తుల పౌలు (58) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనకు సంబంధించి మృతుని భార్య జానకమ్మ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొంతేరు గ్రామం ఆకులు వాని గరువు కట్టా వారి పుంత నందు ఎదురు బదురు ఇళ్లల్లో నివాసం ఉంటున్న బత్తుల యేసుదాసు, పెద్దబ్బులు కత్తుల పౌలు కుటుంబాల మధ్య కొన్ని సంవత్సరాలుగా మనస్పర్థలు ఉన్నాయి. అప్పుడప్పుడు గొడవలు పడుతూ ఒకరినొకరు దూషించుకుంటున్న నేపథ్యంలో బుధవారం రాత్రి కత్తుల పౌలు కుటుంబం ఇంట్లో నిద్రిస్తుండగా బత్తుల ఏసుదాసు అతని భార్య బత్తుల భారతి తలుపులు కొట్టడంతో పౌలు భార్య తలుపులు తెరవగా ఏసుదాసు తన భార్యను వెంటబెట్టుకొని కత్తితో ఇంట్లోకి ప్రవేశించారు. భయభ్రాంతులకు గురైన పౌలు భార్య భారతి కేకలు వేసుకుంటూ తన అల్లుడిని తీసుకురావడానికి బయటకు వెళ్లి తిరిగి వచ్చే లోపు మంచంపై నిద్రిస్తున్న పౌలు మెడపై ఎడమవైపు కత్తితో దాడి చేస్తుండగా ఏసుదాసు భార్య భారతి పౌలు కాళ్లు పట్టుకొని భర్తకు సహకరించిందని ఈ సంఘటనలో పౌలు అక్కడి క క్కడే మృతి చెందినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి నిందితులు బత్తుల యేసుదాసు అతని భార్య భారతి లను పోలీసులు అదుపులో తీసుకొని విచారిస్తున్నారు.

– మృతదేహాన్ని పరిశీలించిన డీఎస్పీ –కత్తుల పౌలు హత్యపై పోలీసులకు సమాచారం అందిన నేపథ్యంలో గురువారం ఉదయం నరసాపురం డి.ఎస్.పి శ్రీవేద కొంతేరు గ్రామంలోని మృత దేహాన్ని సందర్శించి కుటుంబసభ్యులు, స్థానికుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట పాలకొల్లు రూరల్ సీఐ బి శ్రీనివాస్, యలమంచిలి ఎస్సై గుర్రయ్య,పోలీసు సిబ్బంది ఉన్నారు.

## 26 వరకు విద్యార్థులలో సృజనాత్మకతపై శిక్షణ



**పెదపాడు,మేజర్ న్యూస్ :**సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ,అజీమ్ ప్రేమ్‌జీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈనెల 26 వరకు జరిగే 3రోజుల శిక్షణా కార్యక్రమంకు పశ్చిమగోదావరి, ఏలూరు,కృష్ణా,ఎన్టీఆర్ జిల్లాలలోని గణిత ఉపాధ్యాయులు హాజరవుతారు.విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీయడం, వారి సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడడం అనే అంశాల గురించి ఈ శిక్షణ కార్యక్రమంలో చర్చించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అజీమ్ ప్రేమ్ జీ యూనివర్సిటీ నుండి రేష్మ కృష్ణన్, అనంతపురం నుండి పణి జ్యోతి,జిల్లా డి.సి.ఓ ఉమా కుమారి, కళాశాల ప్రిన్సిపల్ దాసరి మేరీ ఝాన్సీ రాణి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉగ్రవాద దాడుల్ని అరికట్టాలి

**– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు దేగా ప్రభాకర్**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో ఆర్.ఆర్.పేట స్ఫూర్తి భవన్ వద్ద జమ్మూ కాశ్మీర్ పహల్గంలో జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ, ఉగ్రవాద భూతం ఫోటోలను దగ్ధం చేశారు.దేగ ప్రభాకర్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఉగ్ర దాడిని భారత కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ ఘటనలో మరణించిన వారికి తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలు చల్లని కాశ్మీర్ లోయలో ఉగ్రవాదులు దాడులను చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం నిఘా వ్యవస్థలు మొద్దు నిద్రలో ఉన్నాయా అని ప్రశ్నించారు. దాడుల అనంతరం కాశ్మీర్ ప్రజలంతా మేమంతా భారతీయులం ఇది ఉగ్రవాదుల్ని తరిమి కొడతామని ప్రదర్శన చేయడం దేశ సమైక్యతకు నిదర్శనమని కితాబిచ్చారు. జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ సహల్గాం గతంలో మరణించిన 26 మందికి తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం మోడీ అమిత్ షా వాగ్దానాలు చెప్పడమే కాకుండా అమలు చేసి చూపించాలని ఉగ్రవాదుల్ని తక్షణమే శిక్షించాలని కోరారు. దేశంలో నక్సలైట్ల మీద పెట్టే శ్రద్ధలో కొంచమైనా ఉగ్రవాదుల పైన చూపాలని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర ఏరియా సహాయ కార్యదర్శి కురెళ్ల వరప్రసాద్,కార్యవర్గ సభ్యురాలు మావూరి విజయ,ఎంఏ హకీమ్, కొండేటి రాంబాబు,ఉప్పులూరి లక్ష్మీ, భవాని, గొర్లి స్వాతి, మంద క్రాంతి కుమార్, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా కార్యదర్శి మన్నవ యామిని,ఏఐటీయూసీ నాయకులు పల్లెం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## యువత సన్మార్గంలో నడచుకోవాలి



**యలమంచిలి, మేజర్ న్యూస్:** చెడు వ్యసనాలకు దూరంగా నేటి యువతీ,యువకులు సన్మార్గంలో నడుచుకోవాలని క్రైస్తవ ఉజ్జీవ ప్రసంగీ కులు పాస్టర్ సిల్వరాజ్ (రావుల పాలెం) అన్నారు. మండలంలోని చించినాడ యేసు కృపా సువార్త సువార్త సంఘము 27 వ.వార్షి కోత్సవం సందర్భంగా చించినాడ అరుంధతీయపేటలో యూత్ మీటింగ్ నిర్వహించారు. కృపా సువార్త సంఘాల అధ్యక్షులువి. రామారావు అధ్యక్షతన జరిగినసభలో సిల్వరాజ్ మాట్లాడుతూ దేవుని మార్గాన్ని అనుసరిస్తూ పిల్లలు కన్న తల్లిదండ్రులకు విధేయులుగా జీవించాలన్నారు. నేటి సమాజంలో సెల్ ఫోన్ల ప్రభావం వలన యువత మంచికంటే ఎక్కువగా చెడుకే ఆకర్షింపబడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ కాపరిచొప్పల వీర కుమార్ కలిగి తి.ఫాల్ రాజు,వి.కె.దాసు,జి.మధు, సంఘ పెద్దలు టి.స్టాలిన్ అహరోను, ఎం ఇశ్రాయెల్, హియిబాబు, ఎం.చిట్టి, యూత్, సంఘ పెద్దలు, స్త్రీల సమాజంతదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా కేసుల్లో నలుగురి అరెస్టు



**కామవరపుకోట,మేజర్ న్యూస్ :** డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఏలూరు డిస్ట్రిక్ట్ ప్రొహినబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ (డిపిఇఓ) ,ఏలూరు జిల్లా, ఏ .ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారం చింతలపూడి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో కామవరపుకోట మండలంలో పాత నాటు సారా కేసులలో పరారీలో ఉన్న జలపావారిగూడెం గ్రామం నుండి జువ్వల సత్యవతి,వెంకటాపురంగ్రామం నుండి రాజులపాటి దుర్గారావు,ఆడమిల్లి గ్రామం నుండి మిరియాల శరత్ కుమార్ (బెల్లం సరఫరా చేసిన వ్యక్తి),కొత్తగూడెం గ్రామం నుండి రాచప్రోలు మల్లికార్జున రావు అను నలుగురును అదుపులోకి తీసుకున్నారు. వారిని చింతలపూడి కోర్టు నందు హాజరు పరచగా మేజిస్ట్రేట్ రిమాండ్ విధించారు. ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు, అబ్దుల్ ఖలీల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ రోజు ఎన్ఫోర్స్మెంట్ ఏలూరు సి.ఐ.భోగేశ్వర రావు కామవరపుకోట మండలం కొండగూడెం గ్రామంలో చీకట్ల రమేష్ వద్ద నుండి (2)లీటర్లు నాటు సారా స్వాధీనం చేసుకొని,(200) లీటర్లు పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి అతనిపై కేసు నమోదు చేశారు. అతనికి బెల్లం సరఫరా చేసిన జూలూరి కిరణ్ పై పరారీ కేసు నమోదు చేశారు.కాగా నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా గురువారం టి.నర్సాపురం మండల తహసిల్దార్ కార్యాలయంలో మండల లెవెల్ కమిటని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు,పోలీసు ఎస్.ఐ,చింతలపూడి ఎక్సైజ్ సి.ఐ.,చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ, పాల్గొన్నారు.

# ఆటకెక్కుతున్న స్వచ్ఛభారత్ స్వచ్ఛ దివాస్





**– ఫోటోలకే పరిమితమవుతున్నారంటూ ప్రజల విమర్శలు**

**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** స్వచ్ఛభారత్ స్వచ్ఛ దివాస్ పథకం లక్ష్యం సాధించక ఫోటోలకే పరిమితమవుతుంది.మండలంలో కొంతమంది అధికారులు తామేదో కష్టపడి పని చేస్తునట్లు ఫోటోలకు ఫోజులు ఇస్తున్నారు తప్ప లక్ష్యసాధనకు నోచుకోవడం లేదు. స్వచ్ఛభారత్ స్వచ్ఛ్ ఆంధ్ర మండలంలో ఆటకెక్కుతుంది. పరిసరాలను గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలనే లక్ష్యంతో ప్రతి నెల మూడవ శనివారం అధికారులు ప్రజా ప్రతినిధులు స్వచ్ఛభారత్ స్వచ్ఛ్ దివాస్‌లో భాగస్వాములు కావాలని ప్రజలను చైతన్య పరచాలని కూటమి ప్రభుత్వం పిలుపునిచ్చింది. ప్రభుత్వం ఇచ్చిన పిలుపును అందుకున్నారు కానీ ఫోటోలకే పరిమితమై పరిశుభ్రత పాటించడంలో విఫలమవుతున్నారనే విమర్శలు ప్రజల నుండి వ్యక్తం అవుతున్నాయి. బుట్టాయిగూడెం గ్రామంలో ప్రధాన రహదారి పక్కన ఎక్కడికక్కడ చెత్తాచెదారం పేరుకుపోయి స్వచ్ఛ భారత్ స్వచ్ఛ దివాస్ పథకాన్ని వెక్కిరిస్తుంది. బుట్టాయిగూడెం సచివాలయం పక్కనఎదు రుగా ఉన్న రైతు భరోసా పక్కన చెత్తాచెదారం తుప్పళ్లు పెరిగి పోయి అస్తవ్యస్తంగా ఉంది. అలాగే ఐసిడిఎస్ ఆఫీస్ వెనుక పిచ్చి మొక్కలు ఆకులు పెరిగిపోయాయి.సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదనే ఆరోపణలు ప్రజల నుండి వ్యక్తం అవుతున్నాయి. కొంతమంది అధికారులకు రెండు చోట్ల ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగిం చడంతో వారు ఎక్కడ ఉంటున్నారో వస్తున్నారో లేదో తెలియక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందడుగు వేస్తుంటే అధికార యంత్రాంగం నాలుగు అడుగులు వెనక్కి వేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు ఫోటోల కోసం కాకుండా గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## విహాన్ ట్రస్ట్‌కు జోసెఫ్ దంత కళాశాల లయన్స్‌చే నిత్యావసరాలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక జేవియర్ నగర్ నందు విహాన్ చారిటబుల్ ట్రస్ట్‌కి సెయింట్ జోసెఫ్ దంత కళాశాల లయన్స్ క్లబ్ వారు బియ్యం, నూనె, కందిపప్పు, పలు రకాల దినుసులను ,పండ్లు అందించారు. భారత దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి విభాగం వారు కళాశాల కరస్పాండెంట్ ,సెక్రెటరీ ఫాదర్ జి.మోజెస్ సహకారంతో లయన్స్ క్లబ్ ఏర్పాటు చేశారు. క్లబ్ ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సేవ కార్యక్రమానికి వారు పూను కున్నారు. విహాన్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కే శ్యాం బాబుకి దంత కళాశాల లైన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ప్రశాంత్,సభ్యులుకి వస్తువులను అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎన్ నల్లయ్య, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమైన బిడ్డ జన్మానికి పౌష్టికాహారం, ప్రశాంతత అవసరం





**– ఉప సభాపతి రఘు రామకృష్ణంరాజు,జిల్లా కలెక్టర్ నాగరాణి**

**ఆకివీడు,మేజర్ న్యూస్ :** ఆకివీడు ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు మహిళా అభివృద్ధి స్త్రీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషణ పక్వాడా పౌష్టికాహార పక్షోత్సవాల్లో గురువారం రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. ప్రత్యేక అతిథిగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రముఖ సినీ నటులు రావు రమేష్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉప సభాపతి కనుమూరి రఘు రామకృష్ణంరాజు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని,తల్లి ద్వారాబిడ్డకు అందుతుందన్న విషయాన్ని గ్రహించాలన్నారు. గర్భిణీలు, చిన్నారులకు పౌష్టిక ఆహారాన్ని అందించేకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొట్లాది రూపాయలను ఖర్చు చేస్తున్నాయన్నారు. గర్భిణీ సమయంలో మంచి విశ్రాంతితో పాటు, శ్రావ్యమైన సంగీతాన్ని వినడం,దైవచింతనను కలిగి ఉండటం మంచి ఆరోగ్యవంతమైన బిడ్డలు జన్మించడానికి దోహద పడుతుందన్నారు. ఆకవీడు ప్రభుత్వ ఆసుపత్రిని లక్షలాది రూపాయలను ఖర్చుచేసి అభివృద్ధి చేయడం జరిగిందని, దురదృష్టవశాత్తు ప్రసూతి వైద్యులు లేకపోవడం చాలా ఇబ్బందికరమైన విషయం అన్నారు. ఈ విషయమై వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీతో డాక్టర్ నియామకానికి మాట్లా డటం జరిగిందని, ఒక వారం లోపుగా ప్రసూతి వైద్యరాలు ఆకువీడు ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ అవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా కలె క్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గర్భవతులు పౌష్టికా హారం తీసు కోవడం ద్వారా ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనిస్తారని, ఆరోగ్య వంత మైన బిడ్డల జన్మం ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుం దన్నారు. గర్భిణీలు, పిల్లలకు పౌష్టికాహారం క్రమం తప్పకుండా అందజే యడంలో తోడ్పాటు అందిస్తున్న ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు అభినందనీ యులన్నారు. రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణం రాజు,జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఐదు మంది చిన్నారులకు అన్న ప్రాసన, 20 మంది గర్భిణీ స్త్రీలకు సీమంతం నిర్వహించి ఆశీర్వదిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీశిశు సంక్షేమశాఖ అధికారి బి.సు జాత రాణి, సిడిపిఓ మీవాణి విజయరత్నం, మోటుపల్లి ప్రసాద్, కూటమి నాయకు లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, బాలింతలు,చంటి పిల్లల తల్లులు, పాల్గొన్నారు.

# ఉగ్రవాదులది పిరికిపంద చర్య

## : ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** ఉగ్రవాదుల పిరికిబంధ చర్యకు భారతీయులు భయపడబోరని ఉగ్రదాడిలో మరణించిన వ్యక్తులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. బుధవారం రాత్రి జీలుగుమిల్లిలోని జగదంబ సెంటర్లో ఉగ్రదాడిలో అమరులైన వ్యక్తుల ఆత్మ శాంతి కలగాలని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లో పహల్గాంలో ఆర్మీ దుస్తులలో గుంటనక్కల్లా మారణాయుధాలతో వచ్చి28 మందిని పొట్టను పెట్టుకున్న ఉగ్రవాదుల ను భారత్ ప్రభుత్వం వదిలిపెట్టదని అన్నారు. ఇటువంటి దుశ్చర్యలకు భయపడే ప్రసక్తే లేదని అన్నారు. ఉగ్రదాడిలో గాయాలపాలైన క్షతగాత్రులు త్వరగాకోలుకోవాలని భగవంతుని వేడుకుంటున్నట్లు తెలిపారు. అమరులైన వారికి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జనసేన అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము,తమ్మిన సాంబ,చిర్రి శ్రీనివాస్, కోరుకొండ సూరిబాబు, వర్తక వ్యాపారులు, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# నెరవేరిన 40 సంవత్సరాల కల





**– రూ,305,15,లక్షలతో యనమదల,రేగుంట బ్రిడ్జిలకు శంకుస్థాపన**
**– చేసిన మంత్రి కొలుసు పార్థసారధి**

**నూజివీడు,మేజర్ న్యూస్ :** గత 40 సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న 3 గ్రామాల కల నెరవేరింది గురువారం రాత్రి ప్రధాన దయాల్ సడక్ యోజన పేజ్ 3లో భాగంగా యనమదల,రేగుంట, మరియు బోరాంచ గ్రామాలను అనుసంధానం చేస్తూ నేరుగా నూజివీడు, అటు ఆగిరపల్లి గ్రామాలకు నేరుగా అతి తక్కువ సమయంలో వెళ్ళడానికి రాక పోకలకు గ్రామాలను అనుసంధానం చేస్తూ 2 వంతెనలకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి,అనంతరం ఏర్పాటు చేసిన గ్రామ పంచాయితీ రాజ్ ఆవిర్భావ దినోత్సవ సభలో మంత్రి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలను బలోపేతం చేయడానికి 1992 ఏర్పడిన పంచాయతీ రాజ్ వ్యవస్థ ఆర్థికాభివృద్ధి బలోపేతానికి గ్రామల అభివృద్ధికి గ్రామాలు పట్టుకొమ్మలని మంత్రి అన్నారు, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత కొన్ని వేల కోట్లతో వేల కిలోమీటర్ల రహదారులు నిర్మించామన్నారు, కూటమి ప్రభుత్వం త్వరలో సుమారు 17 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు నియమించనున్నట్లు మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వ రాకతో మహిళలు ఆర్థికాభివృద్ధి సాదించారన్నారు ఇప్పటికే మహిళలకు గ్యాస్ ఉచితంగా అందిస్తున్నామని అన్నారు, త్వరలో మహిళలకు ఉచిత బసు ప్రయాణం అందిస్తున్నట్లు తెలిపారు. త్వరలో తల్లికి వందనం అందిస్తామన్నారు. తలసరి ఆదాయం పెరిగే విదంగా ముఖ్యమంత్రి అనేక ఆర్థిక సంస్కరణలు చేపట్టారన్నారు. రాష్ట్రాల్లో ప్రతీ పేదవాడికి పక్కా ఇళ్లు కట్టించే బాధ్యత నాది అన్నారు కాశ్మీర్ ఉగ్రవాదుల దాడులను ఖండిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# 10న జరిగే జాతీయ లోక్ అదాలతో కేసులు రాజీ చేయాలి

**– న్యాయమూర్తి వాసంతి**



**నర్సాపురం, మేజర్ న్యూస్ :** పదవ అదనపు జిల్లా జడ్జి,మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ ఎ వాసంతి ఇటీవల బాధ్యతలు స్వీకరించిన విషయం తెల్సిందే. గురువారం స్థానిక కోర్టుహాల్ నందు ప్యానెల్ లాయర్స్,నామినేట్ మెంబర్స్, పారా లీగల్ వాలంటీర్లతో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే అవగహన సదస్సులు ద్వారా సామాన్య ప్రజలకు న్యాయ వ్యవస్థ పై విశ్వాసం కలిగేటట్లు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. పేద కుటుంబాలకు మెరుగైన న్యాయం అందేటట్లు ప్రజల్లో చైతన్యం కలిగించాలి. ఉన్నత న్యాయ సేవా సంస్థల ఉత్తర్వుల ప్రకారం ప్రతి కార్యక్రమాన్ని నిర్వహించి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా మే 10న జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా అందరూ గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలని న్యాయమూర్తి కోరారు.

# పారిశుద్ధ్యం నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**– రద్దీ ప్రాంతాలలో చలి వేంద్రాలు ఏర్పాటు : జేసి**



**భీమవరం,మేజర్ న్యూస్ :** స్థానిక కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో పారిశుధ్యం, పింక్ టాయిలెట్స్, ప్లాస్టిక్ నిర్మూలన, చలి వేంద్రాలు ఏర్పాటు పై జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లతో గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పారిశుధ్యం నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. పింక్ టాయిలెట్స్ నిర్మాణాలకు స్థలాలను గుర్తించాలన్నారు. మురుగు కాలువలు క్లీన్‌గా ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రజలు ఎక్కడపడితే అక్కడ రోడ్లపై చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని వర్షాకాలంలో ఎక్కువగా నీట మునిగే ప్రాంతాలను గుర్తించాలని అన్నారు. ఆక్రమణలో ఉంటే తొలగించే చర్యలు చేపట్టాలని సూచించారు. పట్టణాల్లో కొబ్బరి బొండాలు, తాటి ముంజులు, జ్యూస్ షాపులు ఉండే ప్రాంతాలను గుర్తించి వారు వాడి పారవేసే చెత్తను ఎక్కడ వేస్తున్నారు తెలుసుకోవాలని అన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. వేసవికాలం సందర్భంగా ఎండలు ఎక్కువగా ఉన్నందున ప్రజలు రద్దీగా ఉన్న ప్రాంతాలను గుర్తించి చలి వేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎండ తీవ్రత నుండి కాపాడుకునేందుకు తీసుకునే జాగ్రత్తలపై అవగాహన బ్యానర్లను పెట్టాలని అన్నారు. దాతలు సహకారంతో పార్కులు అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆహార తినుబండారాలు, హోటల్స్ పై తనిఖీ చేసి నాణ్యత లోపాలు ఏమైనా ఉంటే పరిశీలించి నిబంధనలు ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు భీమవరం రామచంద్రారెడ్డి, తాడేపల్లిగూడెం ఎం ఏసుబాబు, తనుకు టి రామకుమార్,పాలకొల్లు బి విజయ సారథి, నరసాపురం ఎం అంజయ్య,ఆకివీడు జి కృష్ణమోహన్, జిల్లా కలెక్టరేట్ డిప్యూటీ తాసిల్దార్ ఎం సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# తాగు నీటిని పొదుపుగా వాడుకోవాలి

## : కమిషనర్ అంజయ్య



**నరసాపురం,మేజర్ న్యూస్:** వేసవికాలం దృష్ట్యా తాగునీటి ఇబ్బంది రాకుండా నీటిని పొదుపుగా వాడుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య పట్టణ ప్రజలను కోరారు. గురువారం 2వ వార్డు శ్రీహరిపేట నందు గల ప్రధాన రక్షిత మంచి నీరు సరఫరా విభాగాన్ని ఆయన పరిశీలించారు. మంచి నీటి చెరువు ప్రాంగణం అంతా పిచ్చి మొక్కలని తొలగించి,ఆలం, క్లోరిన్ వెయ్యాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సిబ్బంది హాజరు పట్టి లను తనిఖీ చేశారు. త్రాగునీటిని శుభ్రం చేసి ప్రజలకు అందివ్వాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో డి ఈ ప్రవీణ్ చంద్ర,ఎ ఈ కిషోర్, సానిటరి ఇన్స్పెక్టర్ పాత్రుడు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అర్జీదారులు సంతృప్తి : జేసి





**నరసాపురం, మేజర్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అర్జీదారులు 80 శాతం సంతృప్తికరంగా ఉన్నారని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పిజిఆర్ ఎస్ అర్జీల పరిష్కారం, రెవిన్యూ అంశాలపై ఆర్డీవో దాసిరాజు,తహాసిల్దార్లు, వీఆర్వోలుతో డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలను మర్యాద పూర్వకంగా ఆహ్వానించాలన్నారు. వారు ఏ పని మీద వస్తున్నారు క్షుణ్ణంగా పరిశీలించి దరఖాస్తులో పెట్టుకున్న విధానమును బట్టి పరిష్కారం చేయాలని అన్నారు. సమస్య పరిష్కారము కానీ ఎడల క్షేత్రస్థాయిలోకి వెళ్లి దరఖాస్తు దారుని, సరిహద్దు దారుని, గ్రామ పెద్దలను కలిసి సమాచారం ఇవ్వాలని అన్నారు. ఐ వి ఆర్ ఎస్ వినతుల పరిష్కారంలో ఫోను ద్వారా సేకరించిన సంతృప్తి చెందని వారి వివరాలను డేటా ద్వారా సేకరించి కొన్ని సమస్యలను జిల్లా జాయి ంట్ కలెక్టర్ అప్పటికప్పుడు పరిష్కరించుట జరిగినది. మరికొన్ని నిర్ణీత వ్యవధిలో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో దరఖాస్తు చేసుకోన్న సమస్యల పరిష్కారంలో 80 శాతం సంతృప్తికరంగా ఉన్నారని అన్నారు. నీటి తీరువా పెండింగ్ బకాయిలను వెంటనే వసూలు చేయాలని చెప్పారు. 22- ఏ ఫైల్స్ సంబంధించి పెండింగ్ ఫైల్స్ పూర్తి చేసి జిల్లా కలెక్టర్ కార్యాల యంకు అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలోఆర్డీవో దాసి రాజు,తహాసిల్దార్లు అయితం సత్య నారాయణ, రాజ్ కిషోర్, వై.దుర్గా కిషోర్,గ్రంధి పవన్, జి.అనిత కుమారి, రవికుమార్, కే.కనకరాజు,ఆర్డీవో కార్యాలయం ఏవో సిహెచ్ పెద్దిరాజు, కె ఆర్ ఆర్ సి తహసిల్దార్ సాయి కృష్ణ, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబ బాధ్యత, ఆరోగ్య భద్రత కూటమి ప్రభుత్వానిదే

**- రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార శాఖ మంత్రి పార్థసారధి**



**ఆగిరపల్లి,మేజర్ న్యూస్:** టీడీపి కార్యకర్తల కుటుంబ బాధ్యత, ఆరోగ్య భద్రత పూర్తిగా కూటమి ప్రభుత్వానిదే - రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. ఆగిరపల్లి మండలం చినఆగిరపల్లి గ్రామ ంలో ఇటీవల ప్రమాదంలో మరణించిన టీడీపీ నాయకుడు బి,సోమయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ,5లక్షల చెక్కును రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారధి అందజేశారు.గత 3 నెలల క్రితం ప్రమాదంలో మరణించిన సోమయ్య కుటుంబాన్ని పరామర్చించి, కుటుంబ సభ్యులను పేరు పేరున పరామర్శించిన మంత్రి,పార్టీ నుండి ఆర్థిక సహాయం మంత్రి పార్థసారధి భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు తెలుసుకొని ప్రభుత్వం నుండి త్వరలో ఆర్థిక సహాయం అందిస్తానని మంత్రి అన్న 3నెలల్లో సోమయ్య కుటుంబానికి గురువారం రూ,5 లక్షల చెక్కును అందించడంతో సోమయ్య కుటుంబం తమ కృతజ్ఞతను తెలియజేసారు. ఈ సందర్భంగా మంత్రి సారథి మాట్లాడుతూ ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త సంక్షేమానికి ,ఆర్థికాభివృద్ధికి అండ దండగా కూటమి ప్రభుత్సం నిలబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నెరుసు సతీష్,చిట్నేని శివ రామకృష్ణ, మడుపల్లి గోపాల్, ఎస్ ఎస్ బాబు, అరేపల్లి శ్రీనివాస రావు, నక్కన బోయిన వేణు, దొండపాటి ఏసుపాదం, పామర్తి నరసింహారావు, చౌటుపల్లి విక్టర్ బాబు, ముల్లంగి శ్రావణ్ కుమార్, తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జేసి ఆదేశాలతో అదుర్స్ రెస్టారెంట్ తనిఖీ : ల్యాబ్‌కు నాణ్యత లేని చికెన్



**భీమవరం,మేజర్ న్యూస్ :** భీమవరంలో గల జువ్వలపాలెం రోడ్డులో అదుర్స్ రెస్టారెంట్లో జాయింట్ కలెక్టర్ వారి ఆదేశాల మేరకు జిల్లా ఆహార భద్రత అధికారి ఎ.ఎస్.రెడ్డి అదుర్స్ రెస్టారెంట్లో ఆహారం,ఆహార పదార్థాల రా మెటీరియల్ క్షుణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో చికెన్ నాణ్యత ప్రమాణాలకు విరుద్ధంగా వినియోగించడం జరుగుతుందని గమనించి, దానిని పరీక్షల నిమిత్తం స్టేట్ ఫుడ్ లాబరేటరీకి పంపించడం జరిగింది. రెస్టారెంట్‌లో వినియోగించే నూనెను పలుసార్లు మరిగించిన వినియోగించిన యెడల అది నిరుపయోగంగా అవుతుందని టిపిసి మీటర్ ద్వారా నిర్ధారించి హెూటల్ యజమానులను హెచ్చరించడం జరిగింది. ఆ నూనెను ఒక క్యాన్లో నిల్వ ఉంచి ఆ నూనెను ఏజెన్సీకి అప్ప చెప్పవలసిందిగా సూచించారు.ఆహార భద్రత నియమాలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరించినచో వారి లైసెన్స్ ను క్యాన్సిల్ చేసి వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఆహార భద్రత అధికారి ఎ.ఎస్ రెడ్డి హెచ్చరించారు.

# అమాయక పర్యాటకులపై ఉగ్రదాడులు అమానుషం

**- జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదుల చర్యలను సమైక్యంగా ఎదుర్కోవాలి**




**ఏలూరు,మేజర్ న్యూస్ :** భారత అంతర్భాగం కాశ్మీర్లో భయానక వాతావరణం సృష్టించేందుకే ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారని ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు అన్నారు.. జనసేన పార్టీ అధినేత,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ఏలూరులో గురువారం సాంత్రం జనసేన కన్నీటి నివాళి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరు జనసేన కార్యాలయం వద్ద నుంచి 12 పంపుల సెంటర్,చేపలు తూము సెంటర్ మీదుగా బోసు శిబిరం వరకు జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు కొవ్వొత్తుల ర్యాలీ అనంతరం కూడలిలో ప్రదర్శన నిర్వహించారు.ఉగ్రదాడి మృతుల ఆత్మకు శాంతి కలగాలని నివాళులర్పించారు.ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ భూతల స్వర్గంలా భాసిల్లే కాశ్మీరు అందాలు తిలకించేందుకు వచ్చిన పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి దుర్మార్గ చర్య అన్నారు. జమ్మూ కాశ్మీర్లో భారత ప్రధాని నరేంద్రమోడీ కృషితో కొంతకాలంగా శాంతి నెలకొన్న నేపథ్యంలో ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించేందుకే ఉగ్రవాదులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత కార్యదర్శి దోనేపూడి లోవరాజు, జిల్లా కార్యదర్శి కస్తూరి తేజస్విని, జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ గుప్తా, నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, 44 వ డివిజన్ కార్పోరేటర్ పొలిమేర దాసు, నగర ప్రధాన కార్యదర్శులు సరిది రాజేష్, కావూరి వాణిశ్రీ, పల్లి విజయ్, కార్యదర్శులు ఎట్రించి ధర్మేంద్ర, బొత్స మధు, కందుకూరి ఈశ్వరరావు, మీడియా ఇంచార్జి జనసేన రవి,తదితరులు పాల్గొన్నారు.

# జోసెఫ్ దంత కళాశాలలో మొక్కలు నాటిన విద్యార్థులు



**పెదవేగి,మేజర్ న్యూస్ :** సెయింట్ జోసెఫ్ దంత కళాశాల యందు అంతర్జాతీయ మ్యాక్సిలో ఫేసియల్ రేడియాలజీ దినోత్సవ సందర్భంగా ఆ విభాగం హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ ఎం శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో కళాశాలలో కరస్పా ండెంట్, సెక్రటరీ ఫాదర్ జి.మోజెస్ సారథ్యంలో ఆ విభాగం వారు కళాశాలల్లోని ఆవరణలో మొక్కల నాటకం జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ మృదుల,డాక్టర్ స్వాతి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు పాత బకాయిలు బిల్లులు చెల్లించాలి

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మణరావు**



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు గత సంవత్సరం వారికి పాత బకాయిలు తక్షణమే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కళింగ లక్ష్మణ్ రావు ప్రభుత్వం డిమాండ్ చేశారు. గురువారం తాడేపల్లిగూడెం మం డలంలోని వివిధ గ్రామాలు ఉప్పరగూడెం, దండగర్ర, బంగారు గూడెం, వీరంపాలెం,పట్టింపాలెం,నీలాద్రిపురం, కడియద్ద పని ప్రదేశంలో ఉపాధి కూలీలు వారి ఎదుర్కొంటున్న లక్ష్మణరావు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నీలాద్రిపురం గ్రామంలో మూడు నెలల నుండి పనిచేస్తున్న డబ్బులు బ్యాంకు ఖాతాలో పడడం లేదని ఉపాధి కూలీలు ఆయనకి చెప్పారు. ఈ విషయ ంపై ఉపాధి కూలీలు ఫీల్డ్ అసిస్టెంట్‌ని అడిగితే బ్యాంకు వెళ్లి చూసుకోండి అంటున్నారు తప్ప సరైన సమాధానం చెప్పడం లేదని వారు ఆయనకు చెప్పారు. ఈ విషయంపై జిల్లా అధికా రుల దృష్టికి తీసుకెళ్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కార్మిక సంఘం నాయకులు దిదే నాగేశ్వరావు, డి వెంకట్ రాజు, డి దొరబాబు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# నేడు ఎం.నాగులపల్లి సెక్షన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** మండలంలోని ఎం నాగులపల్లి సెక్షన్ పరిధిలో గల 33 బై 11 గుండంపల్లి మారంపల్లి పరిధిలో స్టేషన్ మరమ్మ తులు,చెట్లు కొమ్ములు తొలగింపు పనులను శుక్రవారం చేపట్టనున్నట్లు ఎలక్ట్రికల్ ఈఈ అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. మారంపల్లి, కప్పల గుంట, లక్ష్మీ నగర్, తదితర ప్రాంతాల్లో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## 10లో మండల టాపర్ కలపర్తి సాయి పవన్ కుమార్



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండల టాపర్‌గా జీలుగు మిల్లికి చెందిన కలపర్తి సాయి పవన్ కుమార్ 568 మార్కులు రావడంతో గ్రామ పెద్దలు ప్రజాప్రతి నిధులు అధికారులు విద్యార్థికి శుభాకాం క్షలు తెలిపారు. ఎంఈఓ కే శ్రీనివాస రావు తెలిపిన వివరాల ప్రకారం మండల వ్యాప్తంగా 354 మంది పరీక్షలకు హాజరు కాగా 192 మంది ఉత్తీర్ణులయ్యారని ఆయన తెలిపారు. ఈ పరీక్షలలో 54 శాతం విద్యార్థులు పాసయ్యారని తెలిపారు. కలపర్తి సాయి పవన్ కుమార్ జీలుగుమిల్లి జడ్పీ హైస్కూల్లో చదువుతున్నారని తెలిపారు. మం డల టాపర్ కలపర్తి సాయి పవన్ కుమార్‌తో పాటు తల్లిదం డ్రులు కలపర్తి శ్రీను, లక్ష్మి దంపతులను హై స్కూల్ హెచ్‌ఎం చంద్రావతి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అంబేద్కర్ యూత్ సభ్యులు, అభినందించారు.

# పదవ తరగతి ప్రతిభావంతులకు నూజివీడు బిజెపి పురస్కారం




**నూజివీడు,మేజర్‌న్యూస్ :** పదవతరగతి పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ప్రతిభావంతులను బిజెపి నూజివీడు పట్టణ అధ్యక్షురాలు మల్లెపూడి నాగరాణి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సత్కరించాయి. పదవ తరగతిలో 596 మార్కులు సాధించిన టౌన్ ఫస్ట్‌గా నిలిచిన కుమార్ స్కూల్ విద్యార్థిని డింపుల్, 594 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచిన త్రివిధ స్కూల్ విద్యార్థిని చరితశ్రీ లకు మల్లెపూడి నాగరాణి దుశ్శాలువాలతో సత్కరించి భారతమాత చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా నాగరాణి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యుత్తమ ఫలితాలు సాధించి నూజివీడుకే గర్వకారణంగా నిలిచిన డింపుల్, చరితశ్రీల ప్రతిభ అభినందనీయమన్నారు. ఈ ఘనత సాధించిన కుమార్ విద్యాసంస్థల అధినేతలు పిన్నమనేని వెంకట కుమార్, సంధ్యా లక్ష్మీలు, త్రివిధ విద్యాసంస్థల అధినేతలు సబ్బినేని శ్రీనివాస్ దంపతులను, ప్రోత్సహించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎం. రాజశేఖర్, పట్టణ ప్రధాన కార్యదర్శులు దద్దనాల రవికిశోర్, దోసపాటి మల్లిఖార్జున జగదీష్, కార్యదర్శి సూర్య ప్రకాష్ కుమార్, మహిళా మోర్చా నాయకురాలు పద్మిని, కుమార్, త్రివిధ విద్యాసంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

# పహాల్గామ్ ఉగ్రదాడిని ఖండించిన ఎమ్మెల్యే డా.కామినేని



**కైకలూరు,మేజర్‌న్యూస్:** జమ్మూ కాశ్మీర్‌లోని పహాల్గామ్‌లో పర్యాటకులుపై జరిగినఉగ్రదాడిలో 28మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు,20 మందికి పైగా గాయపడ్డారు. సంఘటన జరగడం పట్ల ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈఉగ్రవాదదాడిలో తెలుగు రాష్ట్రాలకు చెందిన జెఎస్ చంద్రమౌళి, మధు సూదన్ ప్రాణాలు కోల్పోయారు వారి ఆత్మలకు శాంతి చేకూరాలనికోరుకుంటూవారి కుటుంభ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పౌరులపై ఉగ్రదాడులు మానవత్వానికి మాయని మచ్చ. ఇటువంటి పిరికిపందచర్యలకు భారతదేశం భయ పడదు. ఉగ్రవాదుల దాడిని కూటమి ప్రభుత్వం తీవ్రంగా ఖండిస్తున్నదని తెలిపారు. అలాగే పర్యాటక ప్రాంతాల్లో భద్రతా లోపాలు ఉన్నట్లు ఈ దాడి సూచిస్తోంది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా కేంద్ర భద్రతా బలగాలను ఆయా ప్రాంతాలలో పెంచాలని కోరారు.

## వాటర్ లీకేజీ పనులు పరిశీలించిన కో-ఆప్షన్ సభ్యులు పెదబాబు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** యుద్ధ ప్రాతిపదికన గత 4 రోజులుగా జరుగుతున్న దెందులూరు సమీపంలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వాటర్ లీకేజీ పనులు శాసనసభ్యులు బడేటి రాధా కృష్ణయ్య, నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ఆదేశాలతో గురువారం కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తూ వాటర్ లీకేజీ పనులను పరిశీలించారు. పబ్లిక్ హెల్త్ ఈఎన్సీ మారయ్య ఇచ్చిన సూచనల ప్రకారం క్రాస్ బండ్ పనులు జరుగుతున్నవి లేనిది మున్సిపల్ కమిషనర్ ఏ.భానుప్రతాప్ ఎం.ఈ సురేంద్రబాబు,పబ్లిక్ హెల్త్ ఎస్.ఈ సుధాకర్,డి.ఈ ఫణిభూషణరావును అడిగి తెలుసుకున్నారు. ఈఎన్సీ మారయ్య చెప్పిన విధంగా ఇసుక బస్తాలతో క్రాస్ బండ్ వేసి,నున్నటి గ్రావెల్ తో ఫిల్ చేసి ప్యాకింగ్ చేసే పనులు పూర్తి అయ్యాయి అని,2రోజులు పరిశీలనలో ఉండాలని కమిషనర్ ఏ.భాను ప్రతాప్,కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబుకు తెలిపారు.

# పహల్వామ్ దాడిని ఖండించిన జనసేన




**ఉండి, మేజర్‌న్యూస్ :** పహల్వామ్ ఉగ్ర దాడి ప్రతి ఒక్కరిని కలచి వేసిందని ఉండి ఏఎంసీ చైర్మన్ ,జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ జుత్తిగ నాగరాజు అన్నారు. ఉండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట ఉన్న గాంధీ విగ్రహం వద్ద బుధవారం రాత్రి జనసైనికులు నివాళులర్పించి మెయిన్ సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జుత్తిగ నాగరాజు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన 28 మంది భారతీయుల మృతికి జనసేన పార్టీ తరపున సంతాపం ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నామన్నారు. జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాదులు అమాయక ప్రజలపై దాడి చేసి చంపడం పిరికిపంద చర్య అని ఆయన విమర్శించారు. తమ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు నియోజకవర్గ కేంద్రాల్లో మూడు రోజులపాటు సంతాపదినాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఉగ్రవాదులను వెంటనే భారత ప్రభుత్వం పట్టుకుని కఠినంగా శిక్షించాలనికోరారు.

ఈ కార్యక్రమంలో ఉండి మండల పార్టీ అధ్యక్షులు ఎడవెల్లి వెంకటేశ్వరరావు కాళ్ల మండల పార్టీ అధ్యక్షులు ఎరుబండి రామాంజనేయులు పాలకోడేరు మండల పార్టీ అధ్యక్షులు గాదం నానాజీ జన సైనికులు అధిక సంఖ్యలో పాల్గొని ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారికి నివాళు లర్పించారు.

# 26న జిల్లా ఓపెన్ చెస్ టోర్నమెంట్

## జయప్రదం చేయాలని సిపిఐ,ఏఐటీయూసీ పిలుపు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** 139వ మేడే వార్షికోత్సవం,సిపిఐ వంద సంవత్సరాల ఉత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 26వ తేదీన ఏలూరు సిపిఐ జిల్లా కార్యాలయం, స్ఫూర్తి భవన్ నందు. జిల్లా ఓపెన్ చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, ఏఐటీయూసీ జిల్లా గౌరవఅధ్యక్షులు కె.కృష్ణమాచార్యులు, జిల్లా నాయకులు పి.కిషోర్ తెలిపారు. గురువారం ఉదయం సిపిఐ జిల్లా కార్యాలయం నందు చెస్ టోర్నమెంట్ బ్రోచర్ ను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీఏర్పడి100సంవత్సరాల సందర్భంగా వాడవాడలా సిపిఐ ఘనంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నదని అన్నారు. ఈ నెల 26వ తేదీ శనివారం,సిపిఐ జిల్లా కార్యాలయం నందు జిల్లా ఓపెన్ చెస్ టోర్నమెంట్ జరుగుతుందన్నారు. జిల్లాలోని చెస్ క్రీడా కారులంతా ఈ పోటీల్లో పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి




చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏలూరు ఏరియా సహాయ కార్యదర్శి కురెళ్ళ వర ప్రసాద్, ఏఐటియుసి ఏలూరు ఏరియా కార్యదర్శి ఎస్ అప్పలరాజు, నాయకులు బిజగన్నాధ రావు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ రాజ్ దినోత్సవంలో పాల్గొన్న చైర్ పర్సన్ పద్మశ్రీ



**మంగళగిరి/ఏలూరు,మేజర్‌న్యూస్ :** మంగళగిరి సికె కన్వెన్షన్‌లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ,పంచాయితీరాజ్ శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ అధ్యక్షతన గురువారం జరిగిన జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ పాల్గొన్నారు.

# వైయస్‌పాలెంలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సత్కారం

### - మండలంలో ప్రథమ స్థానం సాధించిన తెలగంశెట్టి లక్ష్మీ దీప్తి



**నర్సాపురంరూరల్,మేజర్ న్యూస్ :** మండలంలోనియ ర్రం శెట్టి వారి పాలెం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో చదువు తున్న విద్యార్థులు ఎస్ఎస్‌సి ఫలితాలలో అత్యధిక మార్కులతో విజయాన్ని సాధించారు. మండలస్థాయిలో తెలగంశెట్టి లక్ష్మీ దీప్తి 580-600 మార్కులతో మొదటి స్థానం పొందింది. ఆమెతో పాటు పీతాని రమ్యశ్రీ 523-600, కొండా నరేంద్ర కుమార్ 521-600, కోనప రెడ్డి వెంకటలక్ష్మి 526-600 మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా గురువారంగ్రామ సర్పంచ్ నాగ ముత్యమాంబఆధ్వర్యంలో గ్రామస్థులువీరినిఘనంగా సన్మానించారు. విద్యార్థులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు, మెమెంటోలు బహుకరించారు. సర్పంచ్ మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నందునే మా పాఠశాల మండల స్థాయిలో గుర్తింపు పొందింది అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్, ఎర్రం శెట్టి బాబులు మండల విద్యాశాఖ అధికారి పుష్పరాజ్యం హాజరయ్యారు. వైస్ సర్పంచ్ శ్రీదేవి,వాసు,కే.రఘురాం తదితరులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## రైలులో అస్వస్థతకు గురై హైదరాబాద్ వాసి మృతి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ముర్ఘాఫ్పూర్ ఎక్స్ప్రెస్ రైలు బండిలో ప్రయాణిస్తున్న హైదరాబాద్ కు చెందిన ఏడిద శివ నాగ కుమార్ (34) ఒక్కసారిగా అస్వస్థతకు గురి అయ్యాడు ఈసమాచారాన్ని రైల్వే అధికారులకు తెలియజేయడంతో అతన్ని ఏలూరు పెద్ద రైల్వే స్టేషన్ లో రైల్వే సిబ్బంది వైద్య పరీక్షల నిమిత్తం దింపారు. ఏలూరు రైల్వే స్టేషన్లో పరీక్షించిన వైద్యులు అప్పటికే అతను మృతి చెందినట్లు ధృవీకరించారు. మృతదేహాన్ని ఏలూరు సర్వజన ఆసుపత్రి మార్చురికి తరలించారు. రైల్వే ఎస్సై సైమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాతి కాంక్రీటు నాణ్యతా ప్రమాణాలు పరిశీలించిన బృందం



**పోలవరం,మేజర్‌న్యూస్:** పోలవరం ప్రాజెక్టులో అతి కీలకమైన డయాఫ్రంవాల్, గ్యాప్ 12 ఎర్కం రాక్ఫిల్ డ్యాం నిర్మాణాల కోసం వినియోగించే రాతి కాంక్రీటు నాణ్యతా ప్రమాణాల పరిశీలనకు వచ్చిన (సిఎస్ఎంఆర్) సెంట్రల్ సాయిల్ అండ్ రీసెర్చ్ సెంటర్ నిపుణుల బృందం గురువారం మూడో రోజు తమ పరిశీలన నాణ్యతా ప్రమాణాల పరీక్షల కార్యక్రమం నిర్వహించారు. పోలవరం ప్రాజెక్టు ల్యాబ్లో రాతి నాణ్యత, డయాఫ్రంవాల్ ప్రాంతం, బట్రెస్ డ్యాంలలో వినియోగిస్తున్న కాంక్రీటు నాణ్యతా ప్రమాణాలను స్వయంగా పర్యవేక్షించి నమూనాలు సేకరించి పరిక్షలు నిర్వహిం చారు. ఈ బృందం వెంట ఎస్ఐ రెడ్డి రామచంద్రరావు క్వాలిటీ కంట్రోలుఇంజనీర్లు మెగా ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవి సెలవుల్లో పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండండి

**- తల్లిదండ్రులకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచన**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లల పట్ల తమ తల్లిదండ్రులు పూర్తిఅప్రమత్తతతో వ్యవహరించాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని అమ్మమ్మ, తాతయ్యల ఇళ్లకు పిల్లలను పంపించే ముందు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీ తెలిపారు. సహజంగానే పిల్లల్లో వాగులు, చెరువులు, కాలువలు వంటినీటివనరుల్లో ఈత కొట్టాలనే కోరిక ఉంటుందని ,నీటి వనరులకు పిల్లలను దూరంగా ఉంచాలని, అవసరమైతే భద్రత ఏర్పాట్లు కలిగిన స్విమ్మింగ్ పూల్‌కి తీసుకువెళ్లి పిల్లలు కోరిక తీర్చాలని ఎంపీ సూచించారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున సాధ్యమైనంత వరకుపగటిపూట పిల్లలను బయటకు పంపవద్దని ,తప్పనిసరైతే వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీ పేర్కొన్నారు.

**భద్రతా చర్యలు చేపట్టాలని కలెక్టర్‌కు లేఖ**

-వేసవి సెలవుల నేపథ్యంలో చెరువులు, వాగులు, కాలువల్లో ఈత కొట్టేందుకు పిల్లలు వెళ్లే అవకాశం ఉన్నందున నీటి వనరుల వద్ద భద్రత చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వెట్రిసెల్విని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. ఈ మేరకు కలెక్టర్ వెట్రిసెల్వికి ఎంపీ మహేష్ కుమార్ లేఖ రాశారు. నీటి వనరుల వద్ద సచివాలయ సిబ్బంది, గ్రామస్థాయిలో పనిచేసే ఉద్యోగులకు పర్య వేక్షణ బాధ్యతలు అప్పగించాలని లేఖలో పేర్కొన్నారు. అలాగేఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల సేవలు వినియోగించుకోవాలని ఎంపీ సూచించారు.

## నియోజకవర్గ ప్రజలందరికి

# రక్షిత మంచి నీరు : మంత్రి 'నిమ్మల'





**యలమంచిలి,మేజర్‌న్యూస్:** పాలకొల్లు నియోజకవర్గంలో రూ.80 కోట్లతో జలజీవన్ మిషన్ పథకం ద్వారా జలజీవన్ మిషన్ పథకం ద్వారా ప్రజలకు సురక్షితతాగునీరునిఇంటింటికిఅందించే బృహత్రా కార్యక్రమాన్ని చేపట్టామని రాష్ట్ర జల వనరులశాఖమంత్రి డాక్టర్ నిమ్మల రామా నాయుడు తెలిపారు. ఆయన గురువారం యలమంచిలి మండలంలో మన రైతు-మన రామానాయుడు కార్యక్రమంలో రూ.2కోట్ల 20లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. 29 లక్షలతో చింతదిబ్బ గ్రామంలో నక్కల కలవర్ట్ వద్ద నక్కల మేజర్ డ్రైన్ పై గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన,మరో 25.30 లక్షలతో మైనర్ డ్రైన్స్ త్రవ్వ పనులు ప్రారంభం,21.75 లక్షలతో నారిన మెరక గ్రామంలో ఇలపకుర్రు చానల్ పై గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు,27.50 లక్షలతో నారిన మెరక గ్రామంలో గ్రామ పంచాయతి దగ్గరలో జల జీవన్ మిషన్ త్రాగునీటి పథకం పనులకు, 34.40 లక్షలతో గంగడుపాలెం గ్రామంలోగ్రామ పంచాయతి దగ్గరలో జల జీవన్ మిషన్ త్రాగునీటి పథకం పనులకు, 53.30 లక్షలతో గంగడు పాలెం గ్రామంలో వడ్డి లంకచానల్‌పై గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు, 10.50 లక్షలతో లక్ష్మీ పాలెం గ్రామంలో బ్యాంక్ కెనాల్ పటిష్ట (సి.సి. వాల్) పనులకు, 22 లక్షలతో లక్ష్మీ పాలెం గ్రామంలో బ్యాంక్ కెనాల్ చివర జల జీవన్‌మిషన్ త్రాగునీటి పథకం పనులకు కూటమి నాయకులతో కలిసి భూమి పూజ జరిపి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ తాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రతిగ్రామంలో పెద్దఎత్తున పనులు చేపడుతున్నామన్నారు.రైతాంగానికిమేలు జరిగే పనులకు ప్రాధాన్యతనిస్తూ 42 కోట్లతో పలుఅభివృద్ధి పనులు శెరవేగంగా జరుగుతున్నాయి అన్నారు. ప్రధానంగా వంటకాలవల వెంబడి గ్రావెల్ రహదారి నిర్మాణాలు జరుగుతు న్నాయన్నారు. రూ.8కోట్లతో గోదావరి ఏటిగట్టు పటిష్ట పనులు జరుగుతున్నాయని,మరో 8 కోట్లతో ఎలమంచిలి నుంచి చించినాడ వరకు ప్రతిపాదనలు పంపామని,నిధులు రాగానే ఆ పనులు మొదలు పెడతామన్నారు. భవిష్యత్తులో నియోజకవర్గంలో కంచి స్తంభం పాలెం నుంచి బాడవ వరకు గోదావరి ఏటిగట్టును పటిష్ట పరుస్తామని మంత్రి రామానాయుడు తెలిపారు.

# ప్రతి నియోజకవర్గంలో ఇసుక స్టాక్ పాయింట్లు

**- అధికారులకు దిశా,నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా అవసరాలకు అనుగుణంగా ప్రతి నియోజకవర్గ పరిధిలో ఇసుక స్టాక్‌పాయింట్లు అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వేసవిలో నిర్మాణ పనులకు అనుకూలత, రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఇసుక స్టాక్ పాయింట్లు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు సంబంధిత అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలన్నారు. సుమారు నాలుగు ఎకరాల స్థలాన్ని ఇసుక స్టాక్ పాయింట్ కోసం ఎంపిక చేయవల్సి ఉంటుందన్నా రు. ఏలూరు జిల్లాకు తూర్పు గోదావరి జిల్లాలోని తాడిపూడి రీచ్ ను కేటాయించినందున అక్కడ నుండి నియోజకవర్గ ఇసుక స్టాక్ పాయింట్లకు వాహనాలను కేటాయించేందుకు ఏర్పాట్లు చేయాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు.తూర్పుగోదావరి జిల్లాను చేబ్రోలు స్టాక్ యార్డ్‌లో నిల్వచేయడానికి ఇసుక కొనుగోలు చేసేందుకు స్టాక్ పాయింట్‌కు ఇసుక సరఫరా చేసేందుకు 20నుండి30 జీపిఎస్ అను సంధానం కలిగిన వాహనాలను కేటాయించాలని, ఈ విషయంపై తక్షణమే సంబంధిత యజమానులతో సమావేశం నిర్వహించి ఎంపిక చేసిన జాబితాను గనులశాఖడిడికి అందజేయాలన్నారు.టెండర్ ధరఖాస్తులు డిడి మైన్స్ కార్యాలయంలో అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. ఉంగుటూరు మండలం చేబ్రోలు స్టాక్ పాయింట్ కు తహశీల్దారు కస్టోడియన్ గా వ్యవహరిస్తారన్నారు. గూటాలలోని రెండు డీసిల్టింగ్ పాయింట్లను జంగారెడ్డిగూడెం ఆర్డిఓ, చేబ్రోలు స్టాక్ పాయింట్ ను ఏలూరు ఆర్డిఓ పర్యవేక్షించాలన్నారు.అదేవిధంగా కైకలూరు, నూజివీడు నియోజక వర్గాలకు సంబంధించి స్టాక్ పాయింట్లకు ఇసుక సరఫరాకు సమీప కృష్ణాజిల్లా పరిధిలోని ఇసుక రీచ్‌లను గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, గనులశాఖడిడి రవికుమార్,ఆర్టిఓ కృష్ణారావు, కాలుష్య నియంత్రణ మండలి అధికారులతోపాటు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణరాజ్, జంగారెడ్డిగూడెం ఆర్డిఓ ఎంవి రమణ, డిపివో కె. అనురాధ, జంగారెడ్డిగూడెం ఆర్టివో మదానీ

## మంత్రి రామానాయుడు కుమార్తె శ్రీజ పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం



**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** మంత్రి రామానాయుడు కుమార్తె శ్రీజ పుట్టినరోజు సందర్భంగా గురువారంపాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలు,రోగులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్కడ అందరి సమక్షంలో శ్రీజకేక్‌కట్‌చేసి అందరికీ అందజేశా రు. మంత్రి రామానాయుడు, సూర్య కుమారి దంపతులు శ్రీజను ఆశీర్వదించారు. పేదలకు స్వీట్లు,పలావ్, అన్ని రకాల కూరలతో భోజనాన్ని స్వయంగా వడ్డించారు.ఆస్పత్రి నర్సులకు శ్రీజ చేతుల మీదగా పండ్లు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ పేదలకు ఆకలి తీర్చడంలోనే అసలైనసంతృప్తి కలుగుతుందని, అందుకనే ప్రతిఏటానా కుమార్తె, కుమారుడు పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.

## కోనేరు హంపికి అభినందనలు తెలిపిన మంత్రి పార్థసారధి



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి కి రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి గురువారం హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఎఫ్ఐడిఇ ఉమెన్స్ గ్రాండ్ ఫిక్స్ లో చారిత్రాత్మక విజయం సాధించడం హంపి చెస్ ఆటలో నిజమైన లెజెండ్ అని మరోసారి రుజువైయిందన్నారు. ప్రతి కదిలికతో, లక్షలాధిమంది పెద్దకలలు కనడానికి, సరిహద్దులను అదికమించడానికి హంపి విజయం ప్రేరేపణగా నిలుస్తుందన్నారు. గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి మరిన్ని గొప్ప విజయాలు సాధించాలని, చదరంగం బోర్డుపై ఆమె ప్రతిభ ఇలాగే ప్రతిబింబిస్తూవుండాలని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి ఆకాంక్షించారు.

## ఉగ్రదాడిని నిరసిస్తూ విహెచ్‌పి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** దేశ సమగ్రత శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ప్రజా స్వామ్యతంగా ఎదుర్కొంటామని విశ్వహిందూ పరిషత్ సభ్యులు పేర్కొన్నారు. ఉగ్రదాడిలో మరణించిన వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తు దర్భగూడెంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఆర్మీ దుస్తులలో మారణాయుధాలతో వచ్చి 28 మందిని పొట్టను పెట్టుకున్న ఉగ్రవాదులను భారత్ ప్రభుత్వం వదిలిపెట్టదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు బిజెపి నాయకులు కొండపల్లి దుర్గాప్రసాద్, బిజెపి మండల ఉపాధ్యక్షులు భీమిరెడ్డి సత్య వరప్రసాద్ రెడ్డి, పులగం సుబ్బారెడ్డి, కంచర్ల పాండు,కేతిరెడ్డి నెహ్రూ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, పైడిమెర్ల కోటిరెడ్డి, కొప్పుల వెంకన్న, జుజ్జువరపు నరసింహ మూర్తి,పరెడ్డి రామకృష్ణ రెడ్డి,అలవాల రాము తదితరులు పాల్గొన్నారు.